ప్రాణం తీసిన మృత్యు తీగలు

ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న ఇద్దరిపై తెగిపడిన 11 కేవీ కరెంటు తీగలు

కేవీ విద్యుత్ వైర్లు తెగి మీద పడిన ఘటనలో విద్యుత్ షాక్ తగిలి సజీవ దహనమైన ఇద్దరు యాచకులు

- ఇద్దరు యాచకుల సజీవ దహనం
- ఎల్బీనగర్‌లోని సాగర్ రింగురోడ్డులో దుర్ఘటన

మన్సూరాబాద్, జూన్ 15: ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధి సాగర్ రింగ్ రోడ్డు సమీపంలో దారుణం చోటు చేసుకున్నది. ఫుట్ పాత్ పై నిద్రిస్తున్న ఇద్దరు యాచకులపై 11 కేవీ వైర్లు తెగి పడడంతో ఇద్దరు యాచకులు నిద్రలోనే సజీవ దహనమ య్యారు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం ఎల్బీనగర్ లోని సాగర్ రింగ్ రోడ్ సమీపంలోని బాబాయి హోటల్ ఎదు రుగా ఉన్న రేణుక ఎల్లమ్మ దేవాలయం ముందు ఫుట్‌పాత్‌పై ప్రతిరోజు ఇద్దరు యాచకులు(ఓ వ్యక్తి తో పాటు మహిళ) నిద్రి స్తుంటారు. రోజూ మాదిరిగానే భిక్షాటన అనంతరం శనివారం రాత్రి ఇద్దరు రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద ఉన్న ఫుట్ పాత్ నిద్రిస్తున్నారు. అర్ధరాత్రి 1:50 సమయంలో పెద్ద శబ్దంతో 11 కేవీ విద్యుత్ వైరు తెగి ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న కుక్కపై పడ్డాయి. విద్యుత్ షాక్ ప్రభావంతో కుక్క ఎగిరి గుద్దిన తీవ్రతకు ఇన్సులేటర్ మెటల్ రాడ్ విరిగి విద్యుత్ వైర్లు తెగినట్లు భావిస్తున్నట్లు పేర్కొన్నారు. కానీ ఏ ప్రాంతంలో విద్యుత్ స్తంభానికి వాహనం ఢీ కొట్టిందో డిఈ స్పష్టం చేయ లేకపోయారు. మరోవైపు విద్యుత్ స్తంభాలు ప్రమాదానికి గురై నట్లు ఎక్కడా కనిపించలేదని.. తమ తప్పులను కప్పిపుచ్చుకు నేందుకు విద్యుత్ అధికారులు ప్రయత్నిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇద్దరు యాచకులు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆదివారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. 11 కేవీ విద్యుత్ వైర్లు తెగిపోవడం అం త సులువైన విషయం కాదని తెలిపారు. విద్యుత్ వైర్లు తెగి పడిన ఘటనలో ఇద్దరు యాచకులు మృతి చెందడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమా దానికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమా? లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణంలో విచారణ చేపట్టాల్సి ఉందన్నారు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

నిర్వహణ లోపాలకు అమాయకులు బలి

- ప్రాణాల మీదకొస్తున్న విద్యుత్ శాఖ నిర్లక్ష్యం
- చింతల్‌కుంట ఘటనతో మరోసారి బయటపడ్డవైఫల్యం
- సబ్ స్టేషన్లలో పటిష్టంగా లేని భద్రతా వ్యవస్థ

చింతల్‌కుంటలో ఆదివారం జరిగిన ప్రమాదంపై విద్యుత్ నిపుణులు మాత్రం ఇది కేవలం నిర్వహణలోపమేనని చెబుతున్నారు. అధికా రులు చెబుతున్నట్లుగా ఒకవేళ పోల్‌కు ఏదైనా గుర్తుతెలియని వాహనం తగిలితే పోల్ విరగాలని, లేదా కనీసం పెద్ద ఎత్తున దెబ్బతిని ఉండా లని అటువంటి పరిస్థితేమీ అక్కడ కనిపించడం లేదని వారు తెలిపారు. ఇన్సులేటర్‌లో రాడ్ విరిగిందంటున్న అధికారులు ఈ ఘటనకు కార ణాలను విశ్లేషించడం మానేసి అందరినీ తప్పుదోవపట్టిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. కచ్చితంగా ఇన్సులేటర్‌లో రాడ్ విరిగితే ఇన్సులే టర్‌తో సహా వైర్లు గాల్లో వేలాడాలని అటువంటిది కూడా అక్కడ కని పించడం లేదనే వాదన వినిపిస్తోంది. ఈ విషయంలో విద్యుత్ అధికా రులు తమ వైఫల్యాన్ని కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారన్న విషయం స్పష్టమవుతోంది. ఇటీవల నగరంలో జరిగిన ఘటనలకు విద్యుత్ నిర్వహణ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

ఓవర్‌లోడ్ వల్ల తెగుతున్నాయ్..!

వర్షాకాలం ప్రారంభం కాగానే బ్రేక్‌డౌన్లు పెరుగుతాయి. వేసవికాలం వైర్లన్నీ బాగా హీట్ అవడంతో పాటు ఓవర్‌లోడ్ కారణంగా కండక్టర్లు కూడా వీక్ అవుతాయి. వర్షం పడగానే వైర్లు దగ్గరకు వచ్చి ఎక్కడైతే వీక్ ఉంటాయో అక్కడ బ్రేక్ డౌన్ అయి తరుచుగా విద్యుత్ సరఫ రాలో అంతరాయాలేర్పడుతున్నాయి. వేసవి కాలం చివరి నుంచి వర్షా కాలం ప్రారంభం వరకు మెయింటెనెన్స్ పేరుతో చేసే పనులు సక్ర మంగా చేస్తే ఇటువంటి ప్రమాదాలు జరగవనే విద్యుత్ నిపుణులు అభి ప్రాయం వ్యక్తం చేశారు. మరోవైపు కాలం చెల్లిన తీగల వల్లే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. నాణ్యమైన తీగలు ఏర్పాటు చేస్తే 20 నుంచి 25 ఏళ్ల వరకు పనిచేస్తాయి. ఈలోగా తీగలను అధికారులు తరచూ పరిశీలించి బలహీనమైతే కొత్తవి ఏర్పాటు చేయాలి. తీగలపై ఓవర్‌లోడ్ పడితే తెగడానికి ఆస్కారముంది. ప్రమాదానికి కారణమైన విద్యుత్ తీగల్లో యాంప్‌ల విద్యుత్ ప్రవాహమే ఉంది. ఈ మాత్రం లోడ్‌కే తీగలు తెగిపడడం విస్తు గొలుపుతోంది. సాధారణంగా విద్యుత్ తీగలు తెగినప్పుడు 11 కేవీ సబ్‌స్టేషన్లలో బ్రేకర్లు వాటంతటవే పనిచే సి సరఫరా నిలిచిపోతుంది. ఒకవేళ సాంకేతిక కారణాలతో అక్కడ విఫలమైతే 33 కేవీ సబ్‌స్టేషన్‌లో అయినా బ్రేకర్లు పనిచేయాల్సి ఉంటుంది. ఈ రెండు వ్యవస్థలు విఫలమవడంతోనే ఘటన జరిగిన ట్లుగా తెలుస్తోంది.

తీగలను సరి చేయాలి

ప్రతీ ఏటా ఫిబ్రవరి నుంచే 3నెలల పాటు విద్యుత్ నిర్వహణ పనులు చేపడతారు. నిర్వహణ సిబ్బంది స్వయంగా ప్రతీ లైన్‌ను పరిశీలిస్తారు. కిందికి జారిన తీగలను సరిచేయాలి. పాడైన స్తంభాలస్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలి. లైన్లకు అడ్డంగా ఉన్న చెట్లు తొలగించాలి. ఈ పనుల పర్యవేక్షణ లేక ప్రమాదాలకు దారితీస్తున్నట్లుగా నిపుణులు చెప్పారు. అంతేకాకుండా ప్రమాదాల నియంత్రణకు సబ్‌స్టేషన్లలో ఏర్పాటు చేసిన భద్రతా వ్యవస్థలు సరిగా పనిచేయకనే ప్రజల ప్రాణాలు పోతు న్నాయని నిపుణులు చెబుతున్నారు. సబ్‌స్టేషన్‌లో కండక్టర్ల నిర్వహణ , ప్రతీ పీసీబీ కంట్రోల్ దగ్గర రిలే ప్యానల్ ఉంటుంది. ఇందులో ఉండే రెండు కాయిల్స్ క్లోజింగ్ కాయిల్, ట్రిప్పింగ్ కాయిల్స్‌ను ఎప్పటిక ప్పుడు సక్రమంగా నిర్వహించాలి. ఈ రెండు కాయిల్స్ సరైన క్వాలిటీ లేకపోయినా ట్రిప్ కాకపోవడంతో వైర్ తెగిన వెంటనే విద్యుత్ సరఫరా నిలిచిపోదు. మరోవైపు ఎక్కడైనా విద్యుత్ వైర్ తెగిపడితే ఫీడర్ ట్రిప్ అయ్యేందుకు 0.15 సెకన్ నుంచి 0.25 సెకన్‌లోపు సమయాన్ని సెట్ చేయాల్సి ఉండగా సిబ్బంది ఈ సమయాన్ని 0.5 నుంచి 1 సెకన్‌కు సెట్ చేస్తున్నారు. ఇది కేవలం ఎక్కడైనా చెట్లకు వైర్లు తగిలినా, గాలి గట్టిగా వీచినా వైర్లు ఊగితే ట్రిప్ అవుతుందని అందుకోసం ఈ రకంగా సెట్ చేస్తున్నట్లు సిబ్బంది చెప్పారు. కానీ ట్రాన్స్‌కోలో మాత్రం వైర్ తెగిన వెంటనే ఫీడర్ ట్రిప్ అవుతుందని, ఇలా డిస్కంలో సెట్ చేస్తే సెట్ కాదని వారు పేర్కొన్నారు. దీంతో ప్రమాదాలకు ఆస్కారముంటోంది. మరోవైపు విద్యుత్ తీగలు తెగిపడిన వెంటనే ఎర్తింగ్ కావాలని, క్షణల్లో ఆ లైన్లలో సరఫరా నిలిచిపోవాలని కానీ ఆ విధంగా జరగడం లేదని వారు చెప్పారు. విద్యుత సరఫరా చేసే స్తంభాలు, తీగలను శాశ్వత ప్రాతిపదికన పటిష్టం చేయకపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నా యని పలువురు చెప్పారు.

ఘనంగా ఆత్మీయ సమ్మేళనాలు



బొంరాస్ పేట, జూన్ 15: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొంరాస్ పేట ఆవరణలో 1997–98 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి హరిలాల్, పూర్వ ఉపాధ్యాయులు సాయన్న గౌడ్, సాయిబన్న, చంద్రశేఖర్‌గౌడ్, వెంకట్రాములు గౌడ్, చెన్న బసప్ప, సాయప్ప పాల్గొన్నారు. ఉదయం పాఠశాల ఆవరణలో ఉన్న విగ్రహాలకు పూలమాలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు పూలుచల్లి వేదిక వరకు స్వాగతం పలికారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువా పూలదండతో సన్మానిం చారు. విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలని గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, అశోక్ గౌడ్, తిరుపతయ్య, ఆలమయ్య నాయుడు,రాజేశ్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ జూన్ 15: నవాబు పేట మండలం చించల్ పేట పాఠశాలలో 1992–93 సంవ త్సరం బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థులు ఆదివారం వికారాబాద్ పట్టణంలో ఆత్మీ య సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. చాలా రోజుల తర్వాత కలుసుకున్న స్నేహితులను ఆప్యాయంగా పలుకరిస్తూ ఆనందంగా గడిపారు. ఉపాధ్యాయులు నేర్పిన పాఠాలతో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరినట్లు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. అనంతరం గురువులను శాలువాలతో సన్మానించారు.గురువులు రామకృష్ణారెడ్డి, విష్ణు చిత్తం, సత్యనారాయణ రెడ్డి, గోవర్ధన్, యూసుఫ్, హెచ్‌ఎం పాండు పాల్గొన్నారు.

దోమ, జూన్ 15 : దోమ మీదుగా పాలేపల్లి వెళ్లే రోడ్డు దోమ గ్రామంలో గుంతల మయమై నీరు నిలిచి ఇబ్బందులు ఎదురవడంతో మరమ్మతులు చేయని ప్రభుత్వ తీరును నిరసిస్తూ దోమ గ్రామానికి చెందిన కొంతమంది యువకులు పెద్దలు కలిసి గుంతల మయమైన రోడ్డుపై మట్టిని పోయించి చదును చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులను పట్టించుకోకపోవడంపై వారు అసహనం వెక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతి నిధులు స్పందించి రోడ్డు వేసి ప్రయాణాన్ని సులభతరం చేయాలని కోరారు.

నమ్మించి సహజీవనం చేసి

చివరికి ముఖం చాటేశాడు

జూనియర్ ఆర్టిస్టును నమ్మించి మోసం చేసిన జిమ్ ట్రైనర్ అరెస్ట్

బంజారాహిల్స్,జూన్ 15: ప్రేమిస్తున్నానంటూ ఓ జూనియర్ ఆర్టిస్ట్‌ను లోబర్చుకోవడమే కాకుండా 15 లక్షలు తీసుకొని మోసం చేసిన వ్యక్తిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్ రోడ్ నెం 10లోని గాయత్రీహిల్స్‌లో నివాసం ఉంటున్న కాగితాల మహేశ్ (30) అనే వ్యక్తి కృష్ణానగర్‌లో జిమ్ ట్రైనర్ పనిచేస్తుండేవాడు. అతడికి 2021లో పరిచయం అయిన జూనియర్ ఆర్టిస్(27)ను ప్రేమిస్తున్నానని నమ్మించాడు. త్వరలో పెళ్లి చేసుకుందామంటూ ఆమెను నమ్మించి గాయత్రీహిల్స్‌లో గది అద్దెకు తీసుకుని రెండేళ్లపాటు సహజీవనం చేశాడు. అత్యవసర ఖర్చులు ఉన్నాయంటూ నమ్మించి రూ.15 లక్షలు తీసుకున్నాడు. పెళ్లి విషయంలో తన తల్లిదండ్రులను ఒప్పిస్తానంటూ ఏడాదిన్నర క్రితం ఆంధ్రప్రదేశ్‌లోని సొంతూరికి వెళ్లిన మహేశ్ తిరిగి రాలేదు. దీంతో సదరు జూనియర్ ఆర్టిస్ట్ మణికొండలో ఓ ఇంట్లో పేయింగ్ గెస్ట్‌గా ఉంటున్నది. కాగా ఇటీవల మరోసారి అమె వద్దకు వచ్చిన మహేష్ సమస్యలన్నీ పరి ష్కరించుకుని వచ్చానని, త్వరలో పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. ఆమె వద్దనుంచి తీసు కున్న రూ.5లక్షలు తిరిగి ఇచ్చాడు. మిగిలిన డబ్బుల విషయంపై నిలదీయగా ముఖం చాటే శాడు. మహేశ్ గురించి వాకబు చేయగా అతడికి గతంలోనే పెళ్లయిందని, మరో యువతితో సన్నిహిత సంబంధం ఉందని తేలింది. దీంతో తనను శారీరకంగా వాడుకుని మోసం చేశా డంటూ బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో జూబ్లీహిల్స్ పోలీసులు బీఎన్ఎస్ 69 కింద కేసు నమోదు చేశారు. నిందితుడు మహేష్‌ను ఆదివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

రియల్ నష్టాలతో గంజాయి వైపు

రూట్ మారుస్తున్న రౌడీషీటర్లు • లాభాల కోసం సిటీలో అమ్మకాలు

సిటీబ్యూరో, జూన్ 15(నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో రౌడీషీ టర్లు కొత్త దారి ఎంచుకుంటున్నారు. ఇప్పటిదాకా సాగిన స్థిరాస్తి వ్యాపారంలో లాభాలు మందగించడంతో స్మగ్లర్లుగా మారారు. గంజాయి అక్రమ రవాణాపై దృష్టి పెట్టా రు. మహారాష్ట్ర నుంచి గంజాయి తెచ్చి నగరంలో అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ఇటీవలి కాలంలో పట్టుబడుతున్న గం జాయి స్మగ్లర్లలో నగరానికి చెందిన పలు వురు రౌడీషీటర్లు ఉండంతో ఈ విషయం రుజువైంది.

బృందాలు ఎప్పటికప్పుడు మాదకద్రవ్యాల నియంత్రణ కోసం చేసే తనిఖీల్లో ఇటీవల పలువురు రౌడీషీటర్లు పట్టుబడ్డారు. ఈ ఏడాది ఫిబ్ర వరిన మారేడుపల్లి రౌడీషీటర్లు సంజయ్, వపన్, ఏప్రిల్ 11న టప్పా చబుత్రలో ఇమ్రాన్, ఏప్రిల్ 14న చాదర్ ఘాట్‌లో మహమ్మద్ ఇమ్రాన్, ఏప్రిల్ 24న మాసబ్ ట్యాంక్‌లో మహ్మద్ సోఫియానుద్దీన్, మే 20న స్నాచర్ సయ్యద్ సయీద్ హుస్సేన్‌లను పోలీసులు గంజాయి అక్రమ రవాణా చేస్తుండగా అరెస్టు చేశారు. కాగా, నగ రంలో రియల్‌ఎస్టేట్ పూర్తిగా పడిపోవడంతో ఎక్కడా సెటిల్‌మెంట్లు లేక తమకు ఇబ్బందులు అవుతున్నాయని, అందుకే ఈ దందా చేస్తు న్నామని పోలీసు విచారణలో రౌడీషీటర్లు చెప్పినట్లు తెలిసింది. గతంలో తాము సంపాదించిన దాని కంటే గంజాయి అమ్మడం ద్వారానే లాభాలు వస్తున్నాయని రౌడీషీటర్లు పోలీసులకు వివరించి నట్లు సమాచారం

నాగపూర్ నుంచి హైదరాబాద్‌కు

వివిధ కేసుల్లో జైళ్లకు వెళుతున్న రౌడీషీటర్లకు అక్కడ గంజాయి వ్యాపా రులతో పరిచయాలు పెరుగుతున్నాయి. అప్పటికే జైల్లో ఉంటున్న గంజాయి విక్రేతలు, సరఫరాదారులు, గంజాయి పండించే వారితో పరిచయాలు పెంచుకుంటున్నారు. గంజాయిని ఎలా సరఫరా చేయాలో తెలుసుకుని బయటకు రాగానే తమ దందా కొనసాగిస్తు న్నారు. ఇదే సమయంలో ఏ దారిలో తనిఖీలు ఉండవో లేదా తక్కు వగా ఉంటాయో అటువంటి మార్గాలను ఎంచుకొని రౌడీషీటర్లు గంజాయిని తరలిస్తున్నారు. ఇప్పటివరకు ఎక్కువగా గంజాయి ఒడిశా నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్రకు సరఫరా అవుతూ వస్తు న్నది. అందువల్లే ఈ మార్గంలో రోడ్డు, రైళ్లల్లో తనిఖీలు విస్తృతంగా జరుగుతూ ఉంటాయి. కానీ నాగపూర్ నుంచి హైదరాబాద్‌కు మాత్రం పెద్దగా తనిఖీలు జరిగే అవకాశం లేకపోవడంతో రౌడీషీటర్లు ఆ మార్గంలో గంజాయిని నగరానికి చేరుస్తున్నారు. కిలో గంజాయి కోసం 4 వేల నుంచి 7 వేల వరకు వెచ్చిస్తున్నారు. నాగపూర్‌లో కొను గోలు చేసిన గంజాయిని ఎవరికీ అనుమానం రాకుండా ప్రత్యేకమైన ప్యాకేజీ చేయించి.. కిలో 25వేల వరకు అమ్ముతున్నారు.

రౌడీషీటర్ల అరెస్ట్‌తో గంజాయి స్మగ్లింగ్ బయటకు..!

నగర పోలీసు విభాగం, టాస్క్‌ఫోర్స్, నార్కొటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్

బైకు ఢీ కొట్టి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృతి

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 15: కేపీహెచ్‌బీ కాలనీ జేఎన్టీయూ చౌరస్తాలో ముంబై జాతీయ రహదారి దాటుతుండగా... బైక్ ఢీ కొట్టి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మృతి చెందిన సంఘటన కెపిహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం పెన్నాడ అడప వారి వీధికి చెందిన అడప శ్రీకాంత్ (29) నగరంలోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వే ర్‌గా పనిచేస్తున్నారు. గతంలో అతను కేపీ హెచ్‌బీ కాలనీలో నివాసం ఉండగా ఇటీ వలే గోపన్‌పల్లికి ఇంటిని మార్చాడు. ఆది వారం కెపిహెచ్‌బీ కాలనీలోని ఇంట్లో ఉన్న దుస్తులను తీసుకెళ్లడం కోసం... కేపీహెచ్‌బీ కాలనీకి వచ్చాడు. రైల్వే బుకింగ్ కౌంటర్ వైపు నుంచి... జేఎన్టీయూ వైపు నడుచు కుంటూ వస్తున్నాడు. ఈ క్రమంలో కూకట్ పల్లి వైపు నుంచి వచ్చిన బైకు(టీజీ 08 ఆర్ 0397)... ఢీకొట్టడంతో బలమైన గాయా లతో కింద పడిపోయాడు. వెంటనే వైద్యశా లకు తరలించగా అప్పటికే అతడు మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. బైకు నడిపిన వ్యక్తి జి.ప్రవీణ్ రెడ్డి గా గుర్తించి అతనిపై కేసు నమోదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళా కూలీపై వీధి కుక్కలు దాడి

మర్పల్లి, జూన్ 15 : ఓ మహిళా కూలీ పై వీధి కుక్కలు దాడి చేసిన సంఘటన ఆది వారం మండల కేంద్రంలో చోటుచేసు కుంది. కర్ణాటక రాష్ట్రం బీదర్ కు చెందిన కొంతమంది కూలీలు బతుకు తెరువు కోసం ఎర్ర రాయితో ఇండ్ల నిర్మాణ పనుల కోసం వచ్చారు కొన్ని రోజులుగా పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్న కూలీలు ఆది వారం మండల కేంద్రంలో 7వ వార్డులో ఓ ఇంటి నిర్మాణం పనులు ముగించుకొని వెళ్తున్న సమయంలో వీధి కుక్కలు దాడి చేయడంతో మహిళా కూలికి తీవ్ర గాయా లయ్యాయి. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని ప్రజలు భయాందోళనకు గురవు తున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 283 మంది పట్టివేత

సిటీబ్యూరో, జూన్ 15 (నమస్తే తెలంగాణ): రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంలో సైబరాబాద్ పోలీసులు శనివారం రాత్రి స్పెషల్ డ్రంక్ అండ్ తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా కమిషనరేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన వాహనాల తని ఖీల్లో 283మంది మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుపడ్డారు. పట్టుబడిన 283మంది వాహనదారుల్లో 219 మంది ద్విచక్రవాహనదారులే ఉండటం గమనార్హం. కాగా 11 మంది త్రి చక్రవాహనదారులు, 50మంది నాలుగు చక్రాల వాహనదారులు, ముగ్గురు భారీ వాహనదారులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నపడం తీవ్రమైన నేరమని, ఈ చర్య వల్ల రోడ్డు ప్రమాదంతో పాటు ఎవరి మృతికైనా కారణమైతే భార తీయ న్యాయ సంహిత చట్టం 2023, సెక్షన్ 105ప్రకారం హత్యా నేరం కేసు నమోదు చేయ డంతో పాటు 10ఏళ్ళ వరకు జైలు శిక్ష పడే అవకాశమున్నట్లు పోలీసులు హెచ్చరిస్తున్నారు.

నకిలీది పెట్టి.. అసలు దొంగిలించి..

ఖైరతాబాద్, జూన్ 15 : వినియోగదారుడిగా వచ్చి నకిలీ ఆభరణాన్ని పెట్టి అసలైన బంగా రాన్ని తస్కరించాడు ఓ గుర్తుతెలియని వ్యక్తి. పోలీసుల కథనం ప్రకారం....పంజాగుట్ట లోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో ఆభరణాల ఆడిట్ చేస్తుండగా, ఆరున్నర గ్రాముల బంగారు ఆభరణం కనిపించకుండా పోయింది. దీంతో సీసీ కెమెరాలను పరిశీలించారు. గత నెల 30న ఓ గుర్తుతెలియని వ్యక్తి ఆభరణాలను కొనుగోలు చేసేందుకు వచ్చినట్లు నటించి సేల్స్‌మెన్ ఏమారుపాటులో ఉండగా, తన వద్ద ఉన్న నకిలీ రింగు పెట్టి సుమారు ఆరున్నర గ్రాముల బంగారు నగను ఎత్తుకెళ్లాడు. స్టోర్‌హెడ్ అలీ రేజా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు పంజాగుట్ట పోలీసులు తెలిపారు.

భనవనం పై నుంచి పడి విద్యార్థికి గాయాలు

శేరిలింగంపల్లి, జూన్ 15: భవనంపై పడి హెచ్సీయూ విద్యార్థికి తీవ్ర గాయాలైన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం కౌశిక్(22) అనే విద్యార్థి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని ఇంటిగ్రేటెడ్ ఫైనల్ ఇయర్ చదువుతు న్నాడు. ఐ హస్టల్ బ్లాక్ ఏ, రూమ్ నెంబర్ 202లో నివాసం ఉంటున్నాడు. ఆదివారం తెల్ల వారు జామున అదే భవనం మూడవ అంతస్తు నుంచి జారీ స్లాగ్పై పడ్డాడు. దీంతో కౌశిక కు తీవ్ర గాయాలు కావడంతో సమీపంలోని సిటిజన్ హస్పిటల్ కు తరలించారు. అతని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. ప్రమాదవశాత్తు పడ్డాడా, లేక అతనే దూకాడా అనే విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నారు.

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవచ్చు

పూడూరు, జూన్ 16 : కొత్తగా భూమి కొనుగోలు చేసిన, పేర్ల మార్పిడి చేసుకున్న రైతులం దరూ రైతు భరోసా పథకానికి దర ఖాస్తు చేసుకోవాలని మండల ఏఈఓ తులసీ రామ్ ఓ ప్రక టనలో పేర్కొన్నారు. దరఖాస్తులు చేసుకునే రైతులు నూతనంగా వచ్చిన పట్టాపాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు సేవింగ్ అకౌంట్ జతపరచి ఆయా క్లస్టర్ లో వ్యవసాయ విస్తీర్ణ అధికా రులకు దరఖాస్తులను అందజేయాలని సూచిం చారు. గతంలో రైతు భరోసా వస్తున్న రైతు లు దరఖాస్తులు చేసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పూ డూ రు మండల పరిధిలోని ఆయా గ్రామా ల రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ

లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ను అందజేస్తున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

కులకచర్ల, జూన్ 15: ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం చౌడాపూర్ మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 242 మంది లబ్ధిదారులకు మరికల్ రైతు వేదికలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్‌లను స్థానిక నాయకులు,అధికారులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం అడు గులు వేస్తుం దని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇండ్లు రానివారు బాధపడొద్దు, విడత లవారీగా అర్హులందరికీ ఇస్తామని, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే వారికి అతి తక్కువ ధరకే స్టీలు, సిమెంటు అందించే విధంగా కంపెనీలతో మాట్లాడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు.రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదోడు సన్నబువ్వ తినాలనే సంకల్పంతో రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అశోక్ కుమార్, ఎంపీడీవో సోమలింగం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, నాయకులు నరసింహారెడ్డి, దామోదర్ రాజేందర్ రెడ్డి, గోపాల్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, రాములు, సలీమ్, వెంకటయ్య, శేఖర్, సత్యకుమార్ , కృష్ణ చారి, కృష్ణాజీ, మండల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

దోమ: అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని పరిగి ఎమ్మెల్యే శ్రీ రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం దోమ మండల పరిధిలోని దాదాపురు గ్రామంలోని రైతు వేదికలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డితో కలిసి ఆయన మండల పరిధిలోని అన్ని గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ యాదవరెడ్డి , మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఈడిగి అనసూయ, ఏఎంసీ డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి శాంత కుమార్ బద్రి సీనియర్ నాయకుడు రాఘవేందర్‌రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి రమేశ్ నాయకులు బంగ్లా యాదయ్యగౌడ్ బాల్‌రెడ్డి మొగులయ్య గౌడ్, వెంకటరెడ్డి రాజు అధికారులు ప్రజా ప్రతినిధులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ. లక్ష విరాళం

కులకచర్ల, జూన్ 15: పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి చౌడాపూర్ మండల ముదిరాజ్ సం ఘాల అధ్యక్షుడు కృష్ణయ్య ఆదివారం రూ. లక్ష విరాళంగా అందించారు. ఈ సందర్భంగా కృష్ణయ్యను దేవాలయ కమిటీ సభ్యులు అభినందించారు. పోచమ్మ తల్లి ఆశీస్సులు అతని కుటుంబానికి ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు

కులకచర్ల, జూన్ 15 : మండల పరిధిలోని ముజాహిద్‌పూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్